March 30, 2014

## సక్షి(Sakshi) News Paper

- Telugu newspaper సక్షి(Sakshi) has published an article on the PERI Job Fair 2014

### జాబ్ మేళాకు విశేష స్పందన



కొరుక్కుపేట, న్యూస్‌లైన్: విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రముఖ విద్యా సంస్థ పేరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన జాబ్ ఫెయిర్-2014కు విశేష స్పందన లభించింది. ఎంఎన్‌సీతో పాటు, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్, ఐబీఎం, పేరి సాఫ్ట్‌వేర్, ఈక్విటీ ఐసీఎల్, సిటీ బ్యాంకు, హెచ్‌జీఎస్, టాటాసీఎంసీ, ఎంటీసీ గ్రూప్స్, హెచ్‌డీఎఫ్‌సీ సంస్థలు జాబ్ మేళాలో పాల్గొన్నాయి. జాబ్ మేళాను ట్యాన్‌స్టీయ-ఎఫ్ఎన్ఎఫ్ మాజీ ప్రెసిడెంట్, పారిశ్రామిక వేత్త టీఎస్ ధనపాలన్ లాంఛనంగా ప్రారంభించారు. పేరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ సాదవ్ పెరియస్వామి మాట్లాడుతూ జాబ్ ఫెయిర్‌కు విశేష స్పందన రావడం ఆనందంగా ఉందన్నారు. దాదాపు 30 వేల మంది నిరుద్యోగులు జాబ్‌మేళాకు హాజరయ్యారని చెప్పారు. నిరుద్యోగ విద్యార్థుల కోసం జాబ్‌మేళా ఏర్పాటు చేశామని, అధిక సంఖ్యలో మేళాను సద్వినియోగం చేసుకోవడం గొప్ప విషయమన్నారు.